# కొప్పాకలో సర్పంచ్ పి భాస్కర్ దీక్షిత్ ఆధ్వర్యంలో చింతమనేనికి భారీ స్వాగతం

**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని మా టిడిపి కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో గ్రామ సర్పంచ్ పి భాస్కర్ దీక్షిత్ ఆధ్వర్యంలో గ్రామంలో చింతమనేని ప్రభాకర్ కొప్పాక గ్రామ సర్పంచ్ పి భాస్కర దీక్షిత్, మండల టిడిపి అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ లతో కలిసి ఇంటింటికి తిరిగి నూతన కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరమైన సందర్భంగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు గిరిడి అచ్చిబాబు, క్లష్టి ఇంచార్జ్ అయినాల వెంకటనారాయణ ,టిడిపి నాయకులు జంగం రంగారావు , జిజ్జువరపు జయమేష్, మానికొండ ఆశీర్వాదం ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సింగవరంలో సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మోటార్ సైకిల్ పై గ్రామాలలో పర్యటించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోతునూరులో మోటార్ సైకిల్ ఎడ్లబండిలో చింతమనేని పర్యటన





**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** దేశంలో తొలిసారిగా పింఛన్లతో పాటు పేదలకు అన్ని సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అందరికీ రాజ్యాధికారం అందే విధంగా పనిచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం ఆదర్శాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో సుపరిపాలన పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్, నీటి సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలనేసిన నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి జనసేన భాజపా నాయకులతో కలిసి మోటార్ సైకిల్ పై గ్రామంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. అనంతరం టిడిపి జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎడ్ల బండి పై కొద్దిసేపు పర్యటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తలారి ధన్య కుమార్, డొక్కు వెంకటేశ్వరరావు గండి రాజా, లంక అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఆలూరు దంపతులు లక్ష రూపాయల విరాళం

## కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా అనాథాశ్రమానికి దాతృత్వం





**అనంతపురం ఆగస్టు 02 నవభూమి :** వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి దంపతుల కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా నార్పల మండలం కురగానపల్లి గ్రామంలో ఉన్న "చెన్నకేశవ వృద్ధాశ్రమానికి" మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ– "తమ కుమారుడు విరాట్ పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాడు. గత ఏడాదిలాగ ఈ ఏడాది తమ కుమారునిపుట్టినరోజున సందర్భంగా చెన్నకేశవ వృదాశ్రమానికి లక్ష రూపాయల విరాళాన్ని అందించడం కొనసాగుతోంది" అని తెలిపారు. ఆశ్రమంలో నివసించే వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఆశ్రమ నిర్వాహకులను కోరారు. "మీ అందరి ఆశీస్సులు, దీవెనలు మా కుమారునిపై ఉండాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు.

## నేడు సహకార సంఘం చైర్పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న కొట్నాల త్రినాథరావు



**మాడుగుల ఆగస్టు 2 నవ భూమి:** మాడుగుల వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ గా టీడీపీ సీనియర్ నాయకుడు కొట్నాల త్రినాద రావు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కూటమి ప్రభుత్వం సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జి లను నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాడుగుల సహకార సంఘానికి స్థానిక గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు త్రినాధ రావు ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఈ నెల 3 వ తేదీ ఆదివారం సహకార సంఘం చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేస్తారు. గతంలో తన సతీమణి కొట్నాల లత ఎంపీపీ గా పనిచేసారు. నిస్వార్ధమైన నాయకుడిగా పేరొందిన త్రినాధ రావు చైర్ పర్సన్ గా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తనను నమ్మి పర్సన్ ఇంచార్జి గా నియమించినందుకు శాసన సభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజుకు , పెద్దేరు ప్రాజెక్ట్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావుకు కూటమి నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివారం ఉదయం నియోజకవర్గ శాసన సభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి సమక్షంలో చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### ఉత్తమ పియంఎస్‌హెచ్ఆర్ఐ పాఠశాలగా

## ఎంపికైన కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్

**దెందులూరు, ఆగస్టు 2 నవభూమి:** ఏలూరు జిల్లాలో ఉత్తమ పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలగా ఎంపికైందని హైస్కూల్ హెచ్ఎం శర్మ తెలిపారు. కొవ్వలి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్, ఈ పాఠశాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ జాతికి అంకితం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2020 జులై 29 న ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానమునకు 5 సంవత్సరాలు నిండిన సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ దేశంలోని పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ఉత్తమ పాఠశాలలను అన్నింటిని జాతికి అంకితంచేయడం జరిగింది. పాఠశాల పీఎం శ్రీ గా మారిన తరువాత పాఠశాలకు ప్రత్యేకంగా ముగ్గురు ఒకేషనల్ ట్రైనర్స్ ను కేటాయించి వారిద్వారా విద్యార్థులకు వ్యవసాయం గురించి, బ్యాంకింగ్ వ్యవస్థ,ఆర్థిక వ్యవస్థ, ఇన్సూరెన్స్ గురించి, మోటార్ మెకానిజం పట్ల అవగాహన కల్పించడం జరుపబడును. అలాగే ఎన్ సిసి యూనిట్ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ఏర్పాటు. పాఠశాలకు 200 మీటర్స్ రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, ఖో ఖో కోర్ట్స్ . రాంప్స్ నిర్మించడం జరిగింది. కొత్తగా ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. రైన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటుచేయడం జరిగింది. కిచెన్ గార్డెన్ కొత్తగా ఏర్పాటు చేశారు. ఇలా సుమారు 39 అంశాలు సంతృప్త స్థాయిలో ఉండడం జరిగింది. ఈ ఆక్టివిటీస్ అన్నిటిని సంతృప్తికరం చేయడం వలన కొవ్వలి ఉన్నత పాఠశాలను జిల్లాలో బెస్ట్ పీఎం శ్రీ పాఠశాల గా సెలెక్ట్ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో దెందులూరు ఎంఈఓ 1 ఏ వి ఎన్







వి ప్రసాద్, ఎంఈఓ2 శ్రీమతి కె అన్నమ్మ, ఎస్ ఎం సి చైర్మన్ బీద గణేష్ కుమార్, కో ఆప్టెడ్ సభ్యులు కసుకుర్తి రామకృష్ణ, నిట్టా శుభాకరరావు, సొసైటీ చైర్మన్ వెలమాటి అనీల్ కుమార్, న్యాయవాది వెదుళ్ల రాంబాబు, గ్రామ పెద్దలు వెలమాటి రాంబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చిన్నారావు, బాచిబాబు , కసుకూర్తి రామకృష్ణ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### పోతునూరులో అన్నదాత సుఖీభవ పథకాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** రైతుల అభివృద్ధి సంక్షేమానికి తమ తెలుగుదేశం కో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం దెందులూరు మండలం సూపర్ సిక్స్ లో భాగం గా అన్నదాత సుఖీభవ – పి.యం కిసాన్ మొదటివిడత నిధులు విడుదల భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ప్రకాశం జిల్లాలో నిధులు విడుదల చేయుచున్న నేపథ్యంలో భాగంగా దెందులూరు నియోజకవర్గంలో దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన దెందులూరు





నియోజకవర్గం లోని 19950 మంది రైతులకు అన్నదాత సుఖీభవ 9.98 కోట్లు మరియు పి.యం కిసాన్ 3.18 కోట్లు కలిపి మొత్తం13.16 కోట్లు దెందులూరు మండలం పోతునూరు గ్రామం లో స్వరాజ్ కళ్యాణ మండపం లో అన్నదాత సుఖీభవ –పి.యం కిసాన్ మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమం లో భాగంగా పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ బొప్పన సుధాలతో కలిసి అన్నదాత సుఖీభవ చెక్కులను విడుదల చేశారు . అనంతరం సుపరిపాలన లో తొలి అడుగు ఈ కార్యక్రమంలో భాగంగా పోతునూరు గ్రామంలో తాసిల్దార్ సుమతి ఎంపీడీవో శ్రీదేవి వ్యవసాయ ఉద్యానవన శాఖ పరిషత్ అధికారులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తలారి దన్యకుమార్ కుమార్, బీసీ సెల్ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, గండి రాజా, యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ ,జక్కుల ఆశాబాబు, తోట సురేష్, బిళ్ల వీర్రాజు, ఆగుళ్ల నాగు, సాంబశివరావు. పలు మండలాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ, యాదవ కార్పొరేషన్ మరియు తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, నాయకులు,రైతులు , కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు డివిజనల్ మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

### అప్పుడే పుట్టిన బిడ్డకు

## తల్లిపాలు అమృతం కన్నా ఎక్కువ

**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు (ముర్రిపాలు) ఇవ్వడం ద్వారా ముర్రిపాలు లో బలవర్ధకమైన పోషకాలు ఉండటం వలన వ్యాధులు భారిన పడకుండా బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతాడని, తల్లిపాలు దేవుడిచ్చిన గొప్ప వరమని కాబట్టి ప్రతి తల్లి తమ బిడ్డలకు తల్లిపాలు తప్పనిసరి ఇవ్వాలని ఏలూరు తంగెళ్ళమూడి (%వీ=జ జూూచ్%) పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్





మల్లికార్జున్, అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు తంగెళ్ళమూడి %వీ=జ% కాలనీ–1 అంగన్వాడి కేంద్రంలో జరుగుచున్న "తల్లిపాలు వారోత్సవములు "భాగంగా తల్లిపాలు సృష్టిలో కలుషితం లేని పాలని, తల్లిపాలు చంటి బిడ్డలకు అనువైన ఆహారమని, తల్లిపాలు తేలికగా జీర్ణము వుతుందని,తల్లి పాలు పట్టడం ద్వారా బిడ్డ శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉంటుందని తల్లిపాలు ద్వారా నీళ్ళ విరోచనాలు, కామెర్లు పోలియో మొదలగు వైరల్ వ్యాధుల నుండి రక్షిస్తుందని, తల్లిపాలు త్రాగిన బిడ్డ జ్ఞాపక శక్తి పెరిగి చురుగ్గా ఉంటాడని తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డలు అనుబంధం బలపడుతుందని కాబట్టి ప్రతి తల్లి ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించారు, పోత పాలు త్రాగే బిడ్డ కంటే తల్లిపాలు త్రాగే బిడ్డ ఆరోగ్యంగా చురుకుగా ఉంటారని బాటిల్ ఫీడింగ్ వద్దు తల్లిపాలే ముద్దు అని అలాగే తల్లి పాలు ఇవ్వడం ద్వారా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని క్యాన్సర్ తదితర వ్యాధులు బారిన పడకుండా ఉంటుందని తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని అంగన్వాడీ కేంద్రం సరఫరా చేసే పౌష్టికాహారం తీసుకోవాలని,, ప్రభుత్వ ఆసుపత్రిలో కానుపు చేయించుకుంటే కలిగే లాభాలు వర్తించే పథకాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలోహెల్త్ సూపర్వైజర్ – ఝాన్సీ %ూచీవీ ం% – రెహమున్నిస్సా బేగం, నాంచారమ్మ , హెల్త్ అసిస్టెంట్ ఎం. శ్రీనివాసరావు ఆశా కార్యకర్తలు, కమల,దుర్గ అంగన్వాడీ కార్యకర్తలు జయప్రద గ్రామ ప్రజలు, బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

### సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం

## పూర్తయిన సందర్భంగా భారీ ర్యాలీ

**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం కూటమీ ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ శీనన్న నాయకులు ఆడమిల్లి గ్రామ సర్పంచ్ గుడపాటి కేశవరావు అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం ఆడమిల్లి పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు , జుజ్జురి బాబ్జి ఆధ్వర్యంలో ఈరోజు సుపరిపాలులకు తొలి అడుగు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా ఆడమిల్లి పంచాయతీలో భారీ ఎత్తున ర్యాలీ చేసి పంచాయతీలోని ప్రజలందరూ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు, చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ జుజ్జురి బాబ్జి, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల ఆనందరావు తదితర



నాయకులందరూ పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటించాలి

### అవసరమైన ఎరువులు మాత్రమే రైతులు వాడాలి

### పెదవేగి పామాయిల్ పరిశోధనా కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ఎన్వి ప్రసాద్



**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అవసరమైన పురుగుమందులు మాత్రమే వాడాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పెదవేగి పామాయిల్ పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ఎన్వీ ప్రసాద్ అన్నారు. శనివారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెం గ్రామంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, సింహాద్రి సత్యనారాయణ, సింహాద్రి గంగాధరరావు, పుసులూరి యుగంధర్, తదితర రైతులతో కలిసి రైతులకు తోటల్లోనూ పంటల్లో వచ్చే వ్యాధులు వాటి నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి యాజమాన్య పద్ధతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున కొత్త కమ్మవారిగూడెం రైతులు పాల్గొన్నారు

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

### సూపర్వైజర్ శ్రీదేవి



**ఆత్మకూరు నవమి ఆగస్టు 2 :** తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని బిడ్డ జన్మించిన తరువాత ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని అందువల్ల అనేక పోషకాలు బిడ్డకు అందుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి తల్లులకు సూచించారు. తల్లిపాల వారోత్సవాల లో భాగంగా రెండవ రోజు ఏఎస్పేట మండలం గుంపర్లపాడు అంగన్వాడి కేంద్రంలో తల్లిపా ల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి మంజుల మాట్లాడుతూ చిన్న బిడ్డలకు ముర్రుపాలు శ్రేష్టం అన్నారు. పౌష్టికాహారం గురించి తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అహ్మద్ షరీఫ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావాలంటీర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రతి బిడ్డకూ ఒక మొక్క నినాదంతో తల్లి పాల వారోత్సవాలు





**మచిలీపట్నం ఆగస్ట్ 02 (నవభూమి దినపత్రిక):** ప్రపంచతల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మచిలీపట్నం శారదానగర్ సెక్టార్ పరిదిలో దేశాయపేట( గడ్డి బజార్),ఖాలే ఖాన్ పేట,చింతగుంటపాలెం 1 అంగన్వాడీ కేంద్రాల నందు తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా సీడీపీవో గ్లోరీ ఆధ్వర్యంలో సూపర్ వైజర్ ఏ.లక్ష్మీ పర్యవేక్షణ లో ప్రతి బిడ్డకూ ఒక మొక్క నాటాలి అనే నినాదంతో ప్రతి ఇంటికీ వెళ్ళి తల్లులకు మొక్కలు గురించి వివరిస్తూ ప్రతి బిడ్డకూ ఒక మొక్క నాటాలి అనే ఆలోచనను తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా చేపట్టడం ఒక అద్భుతమైన, అర్థవంతమైన ప్రకృతి బహుళ ప్రయోజనాల కలయిక అనీ తల్లి పాలు శిశువు ఆరోగ్యానికి మూలాధారం అయితే , మొక్కలు భూమికి ఊపిరి,మన ఆరోగ్యానికి సహాయకం గా ఉంటాయనే ఆలోచన తో ఒక బిడ్డ కి ఒక మొక్క నాటాలి దాని సంరక్షణ చేయాలి అని ప్రతి తల్లి కీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీ.డీ.పీ.వో కే.గ్లోరి, సూపర్ వైజర్ ఏ.లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఏ.యన్.యమ్ లు,ఆశా వర్కర్లు, మహిళా పోలీసు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# అధాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు మా ఇంటికి వద్దు అని అడ్డుకోండి: సిపిఎం




**మాడుగుల ఆగస్టు 2 నవభూమి:** మాడుగుల మండలం లోని అన్ని గ్రామాల్లో అదానీ స్మార్ట్ మీటర్లను ఇంటికి బిగించకుండా అడ్డుకోవలని శనివారం అజయపూరం గ్రామం లో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహామూర్తి వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు కె.భవాని. మాట్లాడుతూ కరెంటు చార్జీలు భారం ప్రజలపై పడుతుందని గత మూడు నెలలుగా 300 వచ్చే కరెంట్ బిల్లు ఇప్పుడు 1000 నుండి 2000 పైన వస్తుందని ఈ భారాన్ని మోయలేని పరిస్థితులు ఉంటే ఇప్పుడు కొత్తగా ఆదాని స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి ప్రజలపై మరింత భారం పెరుగుతుంది మీ ఇంటిలో బాగున్న కరెంటు మీటర్ తొలగించి ఆదానికి కంపెనీవారు స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త గుట్టు చప్పుడు కాకుండా ముందు కార్యాలయాలకు ఆ తదుపరి వ్యాపార సంస్థలకు షాపులకు మీటర్లు బిగించారు స్మార్ట్ మీటరుకు సెల్ ఫోన్ పద్ధతిలో ముందుగానే డబ్బులు చెల్లించి రీచార్జ్ చేసుకోవాలి ఇంటికి వచ్చి రీడింగ్ తియ్యరు బిల్లు ఇవ్వరు సమాధానం చెప్పే నాధుడు ఉండరు ఇప్పుడు మీ అనుమతి లేకుండా మోసపు మాటలు చెప్పి బెదిరించి మీ ఇంటికి మీటర్ మార్చుతున్నారు ఈ మీటర్ వలన శాశ్వతంగా మనపై విపరీతమైన విద్యుత్ భారాలు పడతాయి బిల్లు ఎక్కువ వచ్చిందని అడిగే హక్కు కూడా ఉండకుండా పోతుందని విద్యుత్ పంపిణీ కూడా ఆధాని లాంటి బడా కంపెనీల చేతిలోకి వెళ్ళిపోతుంది స్మార్ట్ మీటర్ వలన నష్టాలు ప్రమాదాలు గుర్తించండి స్మార్ట్ మీటర్ కు అంగీకరిస్తే పులి బోనులో మన తలపెట్టినట్లే అందుకే ఆదిలోనే అడ్డుకోండి అని సిపిఎం పార్టీ పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమంలో వంతాల కేశ్వరరావు పాంగి మచిరాజు గెమ్మెల పోతురాజు. రాజులమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు సీసీ కెమెరాల వితరణ




**అనంతపురం-నవభూమి:** అనంతపురం జిల్లా రాప్తాడు మండలం జయలక్ష్మిపురంకు చెందిన ఎస్‌జిఎస్ ట్రస్ట్ 15 సిసికెమెరాల ను అందించింది. జయలక్ష్మిపురంలోని గణపతి సచ్చిదానంద ఆశ్రమం లో జరిగిన కార్యక్రమంలో సిసి కెమెరాలను ఎస్‌జిఎస్ ట్రస్ట్ వితరణ చేసింది. నేరాల కట్టడిలో సిసి కెమెరాల పాత్ర ఉంటుందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఈ సి సీ కెమెరాల విలువ 2 లక్షలు ఉంటుందని ఎస్ జి ఎస్ ట్రస్ట్ మెంబర్ నవీన్ దత్త పేర్కొన్నారు. రాప్తాడు డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ హర్ష సమక్షంలో సి సి కెమెరాలను అందించారు

## రక్షాబంధన్ ఘనంగా నిర్వహించాలి




**మాడుగుల ఆగస్టు 2 నవభూమి:** మండలంలో ఈనెల 9 వ తేదీ శనివారం రక్షాబంధన్ ఘనంగా నిర్వహించాలని సమరత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ చంద్రమాల కొండయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం మాడుగుల లో సమరత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ జి.మహేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సందర్భంగా చంద్ర మాలకొండయ్య మాట్లాడుతూ ఈ నెల 9న రక్షాబంధన్ ఘనంగా నిర్వహించాలన్నారు. అలాగే సమావేశంలో పాల్గొన్న సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సమరత సేవ ఫౌండేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి సన్యాసి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామం ఉండ్రాజవరంలో సందడి చేసిన సినీ హీరో జరజాపు విరాజ్ అశ్విన్



**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** తన సొంత గ్రామంలో కొచ్చి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రముఖ సినీ హీరో బేబీ చిత్రం హీరో జరజాపు విరాజ్ అశ్విన్ అన్నారు. శనివారం దెందులూరు మండలం తన సొంత గ్రామమైన ఉండ్రాజవరం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి సినీ హీరో సందడి చేశారు. బేబీ సినిమా నటుడు జరజాపు విరాజ్ అశ్విన్ దెందులూరు మండలం ఉండ్రాజవరం లో కనకదుర్గమ్మ ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు శనివారం సాయంత్రం నిర్వహించారు. ఉండ్రాజవరం గ్రామానికి చెందిన సినీ హీరో అశ్విన్ కొంతకాలంగా హైదరాబాదులో ఉంటున్నారు. సినిమా పరిశ్రమలో ప్రవేశించిన తర్వాత ఇప్పటివరకు ఎనిమిది సినిమాలలో నటించినట్లు ఆయన తెలిపారు. బేబీ సినిమా ద్వారా ఎక్కువ గుర్తింపు వచ్చిందన్నారు. బేబీ సినిమాకు సంబంధించి స్క్రీన్ ప్లే, ఒక పాటకు జాతీయ అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు. సొంత గ్రామంలోని అమ్మవారిని దర్శించుకోవడం మరింత సంతోషదాయకంగా ఉందన్నారు. ఇదే ఆలయానికి ఐదేళ్ల క్రితం వచ్చానని మళ్లీ ఇప్పుడు కుటుంబ సభ్యులతో వచ్చినట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన ఆయనను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సున్నా నరేష్, జరజాపు శ్రీనివాసరావు, కనకల సూర్య, సున్నా రాంబాబు, గరక గంగాధర్ రావు, మద్దుల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వీధి దీపాలతో
# చుక్కల వాకిలిగా మారిన వట్లూరు



**దెందులూరు, ఆగస్టు 2 నవభూమి :** "వీధి దీపాలతో చుక్కల వాకిలిగా మారిన వట్లూరు - ఏలూరు ప్రధాన రహదారి - ఎన్నో ఏళ్లకు తీరిన వేలాదిమంది ప్రయాణికుల అవస్థలు - నెరవేరిన ఏలూరు ప్రజల చిరకాల స్వప్నం - దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి గారి చొరవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ప్రజలు ఏలూరు జిల్లాకు ప్రధాన నగరమైనటువంటి ఏలూరు నగరానికి నిత్యం వేలాదిమంది చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వచ్చి వెళుతుండటం, అదేవిధంగా ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం, చదువులు నిమిత్తం తిరిగి వచ్చే నిత్యం వేలాదిమంది ప్రయాణించే రహదారి అది.. అయితే రాత్రి అయిందంటే చాలు చిమ్మ చీకట్లో సింగిల్ లైన్ రోడ్ లో బ్రతుకు జీవుడా అంటూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిందే. అదే దెందులూరు నియోజవర్గ పరిధిలోని పెదపాడు మండలానికి చెందిన వట్లూరు గ్రామం వద్ద నుంచి జాతీయ రహదారిని కలిపే ప్రధాన కూడలి అయిన ఎస్వీ రంగారావు స్టాట్యూ సెంటర్ వరకు ఉన్న అతి ముఖ్యమైన రోడ్డు. ఏలూరు నగరానికి ప్రముఖ ముఖద్వారంగా కూడా చెప్పవచ్చు..నిత్యం ఏలూరు నగరానికి వచ్చే ప్రజలు ఏలూరు నగరం నుంచి తిరిగి వెళ్లే ప్రజలు వేలాదిమంది ఈ రహదారి గుండా ప్రయాణిస్తూ ఉంటారు. అయితే చీకటి పడిందంటే చాలు ఎటువంటి స్ట్రీట్ లైటింగ్ సిస్టం లేకపోవడంతో ఈ రహదారి అత్యంత ప్రమాదకరంగా మారి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతూ ఉంటారు. అకస్మాత్తుగా వచ్చే వాహనాలను తప్పించుకుంటూ ఆ చీకట్లోనే ప్రయాణిస్తూ ఉంటారు , అనేక సార్లు రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు కూడా ఉన్నాయి... ఇక ద్విచక్ర వాహనంపై ప్రయాణించే భార్యాభర్తలు గాని, మహిళలు గాని, ఒంటరిగా వెళ్ళే వ్యక్తులు గానీ అయితే వారి భద్రత కోసం ఆందోళన చెందుతూనే ఆ రోడ్డు వెంట ప్రయాణిస్తూ ఉండేవారు... అయితే ఇదంతా నిన్నటి వరకు ఉన్న గతం.వేలాది మంది ప్రజలు ఈ రహదారిలో ఇంత తీవ్ర అవస్థలు పడుతున్నారు అని గమనించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు వట్లూరు గ్రామం నుంచి నేషనల్ హైవే ని కలిపే కూడలి వరకు కూడా స్ట్రీట్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. వాటిలో భాగంగా ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి గారితో కలిసి జూన్ 4, 2025వ తేదీన వట్లూరు నుంచి నేషనల్ హైవే సెంటర్ వరకు గల రహదారిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. నిత్యం రాత్రి వేళల్లో వేలాదిమంది ప్రయాణించే ఈ రహదారి లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, అందుకు స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేసే అంశంపై ప్రత్యేకంగా చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి గారిని కోరారు..ఈ నేపథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి గారు సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి అవస్థలను పరిష్కరించడం కోసం చూపిన ప్రత్యేక చొరవతో తాజాగా అక్కడ వట్లూరు గ్రామం నుంచి నేషనల్ హైవే ను కలిపే రహదారి వరకు కూడా స్ట్రీట్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఇదే రహదారిలో చిమ్మ చీకట్లో బ్రతుకు జీవుడా అంటూ ప్రయాణించినటువంటి ఏలూరు నగర ప్రజలు, పెదపాడు మండల ప్రజలు సహా ఎంతోమంది ప్రస్తుతం ఈ విద్యుత్ దీప కాంతులతో వెలిగి పోతున్న రహదారిపై ఎంతో సంతోషంగా, హమ్మయ్య అనుకుంటూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు..ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల తరబడి వేలాదిమంది ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి అవస్థలను పరిష్కరిస్తూ వట్లూరు గ్రామం నుంచి నేషనల్ హైవే వరకు కూడా స్ట్రీట్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసినటువంటి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి గారికి స్థానిక గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## దెందులూరు నర్సింగ్ కాలేజీలో జాతీయ జెండాలి రూపకర్త పింగళి వెంకయ్య జయంతి



**దెందులూరు ఆగస్టు 2 నవభూమి :** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలుఅంగరంగ వైభవంగా నెరవేర్చడం జరిగిందని దెందులూరు నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ సుగి శెట్టి నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి %చీ%. లావణ్య మాంట్లాడుతు పింగళి వెంకయ్య గారు 1876 ఆగస్టు 2 కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రు లో జన్మించారు. 19 ఏండ్ల వయస్సులో సైన్యంలో చేరి, గాంధీజీ పరిచయంతో స్వాతంత్ర్యోద్యమం.. -లోప్రవేశించారు. 1921 విజయవాడలో అఖిల భారతీయ కాంగ్రెస్ సమావేశంలో గాంధీని కోరికపై జాతీయ జెండాను రూపొందించారు. %జీబశ్రీఎ% 22 తేదీన 1947 లో రాజ్యాంగ సభ జాతీయ పతాకాన్ని ఆమోదించింది. అదేవిధంగా పింగళి వెంకయ్య గారి జయంతి సందర్భంగా నూపాటి వీధి యందు లిర్యాలీలి నిర్వహించి విద్యార్థులు లివృత్తాకారంగాలి నిలబడి పింగళి వెంకయ్యగారికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టినరోజును సేవా కార్యక్రమంగా మార్చిన దోస్తీ ఫౌండేషన్.. చైర్మన్ మహబూబ్



**ఒంగోలు, ఆగస్టు 2 (నవభూమి)** పుట్టినరోజును ఓ సాధారణ వేడుకగా కాకుండా మానవీయతతో కూడిన కార్యక్రమంగా మార్చిన ఉదాత్త సంఘటన శనివారం ఒంగోలులో చోటుచేసుకుంది. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో, ఆయన మనవడు షేక్ నూరజ్ పుట్టినరోజు సందర్భంగా సేవిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం క్రమంలో సీతారామ పురం ప్రాంతంలో ఉన్న సేవిత వృద్ధుల ఆశ్రమంలో నివాసముండే 30 మంది వృద్ధ మహిళలకు చీరలు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ, "పేదవారికి, వృద్ధులకు, వికలాంగులకు, దివ్యాంగులకు మా ఫౌండేషన్ తరఫున ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందుబాటులో ఉంటాయి," అని తెలియజేశారు. అలాగే, పుట్టినరోజులు మరియు ఇతర శుభకార్యాలు సాంప్రదాయ ఆర్భాటాలకు పరిమితం కాకుండా, అలాంటి సందర్భాలలో పేదవారికి చేయూతనివ్వాలని ఆయన ప్రజలను కోరారు. "ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్లనే దేవుని ఆశీస్సులు సిద్ధిస్తాయని నేను నమ్ముతాను," అని పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.


## కానిస్టేబుల్‌గా ఎంపికైన ఆటో డ్రైవర్ కుమార్తె



**అమలాపురం ఆగస్టు 2.నవభూమి:** ఏపీ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామాని కి చెందిన జల్లి నాగమణి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యింది. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో 107 మార్కులు సాధించింది. జల్లి సర్దార్ బాబు దమయంతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు కాగా తండ్రి సర్దార్ బాబు స్థానికంగా ఆటో డ్రైవరుగా జీవనం సాగిస్తున్నాడు. ఆటో కష్టంతోనే పెద్ద కుమార్తె నాగమణిని డిగ్రీ వరకు చదవించగా పోలీస్ యూనీఫామ్‌పై ఉన్న మక్కువతో పోలీస్ అవ్వాలన్న లక్ష్యంతో కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమయినట్లు నాగమణి తెలిపింది. తనకు సమీప బంధువు అయిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్బి ఎస్సైగా విధులు నిర్వహిస్తోన్న అర్జమ్మ ఆదర్శంగా తీసుకునే తాను పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు ప్రయత్నించానని, తొలి ప్రయత్నంలోనే విజయం సాధించినట్లు సంతోషం వ్యక్తం చేసింది. తనకు సహకరించిన అమలాపురం బీబీసీ ఇనిస్టిట్యూట్ రత్నప్రసాద్‌కు, ఏ ఎస్పీ మోకా సత్తిబాబు తన తల్లి తండ్రులు పెదనాన్న సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపింది. ఇదే స్ఫూర్తితో ఎస్సై పరీక్షలకు సిద్ధమవుతానని విజేత నాగమణి స్పష్టం చేసింది.. కానిస్టేబుల్ గా ఎంపికైన నాగమణి ని పలువురు అభినందించారు.

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం"
# 2025 - 26 మొదటి విడత ప్రారంభం

- అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అనంతపురం, ఆగస్టు 02 నవభూమి బ్యూరో :** ప్రకాశం జిల్లా దర్శి మండలం ఈస్ట్ వీరాయపాలెం గ్రామం నుంచి శనివారం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ మహబూబ్ భాష, సర్పంచ్ లాలితమ్మ, ఎడిఏ అల్తాఫ్ భాష, మండల వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్, మాండల కన్వీనర్ మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచిన హామీలలో భాగంగా నేడు ముఖ్యమంత్రి దర్శి నుండి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు వెరసి రూ.192.95 కోట్లను రైతుకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో మన రాష్ట్రంలో ఈ పథకం కింద పెద్దఎత్తున రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ఈ పథకం కింద లబ్ధి చేకూర్చడం జరుగుతోందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపాలని, వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున రైతులకు మేలు చేకూరేలా మన రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏడాదిలో మూడు విడతల్లో 14 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలను వెరసి మొత్తం 20 వేల లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 13,500 రూపాయల కన్నా మిన్నగా కూటమి ప్రభుత్వం 20వేల రూపాయలు ఇస్తోందని తెలిపారు. రైతుల ఈకేవైసి పెండింగ్ లేకుండా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం గ్రామం నుండి మొదటి విడత 2025- 26 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకానికి ముఖ్యంగా సన్నకారు , చిన్న రైతులు, దేశీ కౌలురైతులు, పీఎం కిసాన్ ప్లాన్‌లో ఉన్న వారు అర్హులన్నారు. విడతల వారిగా కేంద్ర భాగం రాష్ట్ర భాగం మొత్తంగా.. 1వ ?2,000 ?5,000 ?7,000, 2వ ?2,000?5,000 ?7,000,3వ ?2,000 ?4,000 ?6,000, వెరసి మొత్తం ?6,000 ?14,000 =20,000- రాష్ట్రం మొత్తం మీద 46.86 లక్షల మంది అర్హులైన రైతులకు ఈ సహాయం అందుతోంది. కేంద్రం ?831.53 కోట్లు మరియు రాష్ట్రం ?2,343 కోట్లు వెరసి 3174.53 కోట్ల రూపాయల పంపిణీకి శ్రీకారం చుట్టింది.లిఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 6.62 కోట్ల రూపాయల మెగా చెక్కును ఇంచార్జి జిల్లా కలెక్టర్, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# న్యాయం ఎప్పటికి చేస్తారు సారు అంటూ ఓ తల్లిదండ్రుల ఆవేదన

- నా కూతురు లిసింగవరపు సోఫియాలి చనిపోయి రెండు సంవత్సరాలు అవుతోంది







**గుడివాడ ఆగస్ట్ 03 (నవభూమి)** 2023 నవంబరులో చనిపోతే డిసెంబరు 5న కేసు నమోదు చేస్తే, డిసెంబరు 6న పోస్టుమార్టం నిర్వహిస్తే ఇప్పటికీ దిక్కు లేకపోయింది.. లిఅనుమానాస్పద మృతిలి చెంది పలు సెక్షన్లతో ఐదుగురు మీద కేసు నమోదు చేసి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఛార్జ్ షీట్ నేటికీ ఫైల్ చేయలేదు.. ఛార్జ్ షీట్ వేయడానికి ఎన్ని నెలలు సమయం పడుతుంది ఎంత గడువు కావాలి. చట్టప్రకారం ఎన్ని నెలల్లో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలి..లికింద స్థాయి పోలీస్ నుండి జిల్లా స్థాయి పోలీస్ వరకు పరపతి డబ్బుతో కేసు కదలకుండా ఆపేశారు..పోలీస్ శాఖ కూడా వారికే మద్దతు పలుకుతోంది.. నా కూతురు సోఫియా ఎం.టెక్ చదువుకుని,ఎంతో ఉత్సాహం గా కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో అనుమానాస్పద మృతి చెందింది.. లిగుడివాడలో పెద్ద పేరు కలిగిన డాక్టర్ పిన్నమనేని ప్రశాంత్ తండ్రి వెంకట రామయ్య, భార్య ప్రత్యూష, డాక్టర్ పాలడుగు వెంకట్రావు సూపర్వైజర్ తిరుపతి. లిరోజు రోజుకి కృష్ణాజిల్లా పోలీసుల మీద నమ్మకం చచ్చిపోతోంది..లి లిఏలూరు రేంజ్ ఐజి గారి దృష్టికి పెట్టినా ఏ మాత్రం కదలిక లేకపోయింది.. 2023 నవంబర్ నుండి ఎన్నో సార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవిన్స్ కార్యక్రమంలో పెట్టినా ఏ సమాధానం లేదు.. పెట్టిన కొన్ని రోజులకు టౌన్ పరిధి సీఐ స్టేషన్ కి పిలిపిస్తారు నన్ను ఓ ఫోటో తీసి అధికారులకు షేర్ చేస్తారు.. బదిలీ పై వెళ్లిన డిఎస్పీ శ్రీకాంత్ నా కూతురు మొబైల్ ఫోన్స్, ఆధారాలు తీసుకున్నారు. సిఐడి కి ఆర్జి పెట్టినా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ బదిలీ చేయలేదని లి సిఐడి శాఖ చెప్తోంది..లి నా కూతురు చావు కారకులు ఎలాంటి చీకు చింత లేకుండా ఉన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో డబ్బు పరపతి ఉన్న ఆధిపత్య కులాల వారు మా లాంటి సామాన్యులను చంపేసిన ఇంక అంతేనా..!? గత ప్రభుత్వంలో కొందరు నాయకుల అండదండలతో నెట్టుకొచ్చారు.. అంటే, ఆధిపత్య కులాల వారికి ఏ పార్టీ అధికారంలో ఉన్నా పెద్ద పీట వేస్తున్నారు.. ఓ సామాన్యుడి ఓటుకి తప్ప వారి ప్రాణానికి హక్కులకూ విలువ లేదని అర్థం అవుతోంది.. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను సైతం నీరుగారుస్తూ... పేదోడికి ఓ చట్టం ఉన్నోడికి ఓ చట్టం అమలు చేస్తోంది...నా కూతురు మరణం అనంతరం నా భార్య మంచానికి అంటుకుని పోయింది,నేను మానసికంగా కుంగిపోయాను.. ఓ సినిమా తరహాలో పూడ్చిన మృతదేహాన్ని తవ్వి తీసి పోస్టుమార్టం చేశారు. తప్పుడు రిపోర్ట్ ఇచ్చి కేసు తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు..పోలీస్ శాఖ, ప్రభుత్వ డాక్టర్స్, మీడియా ఇలా అన్ని రకాలుగా నా కూతురు మరణానికి న్యాయం చేయడం లేదు... కేవలం డబ్బు పరపతి ఉండటంతో ఇంతలా దోషులకు ఇంత స్వేచ్ఛ ఉంటుందా..!! కేస్ ఇలా ఇన్ఫ్లుయెన్స్ చేయబడుతుందా..!?లేనోడు జేబు కొడితే జైలు.. లేనోడు కన్ను కొడితే జైలు, కాలు కొడితే జైలు .. లేనోడు ఏ చిన్న తప్పు చేసినా జైలే..తప్పులన్నీ లేనోడే చేస్తున్నట్లు చట్టాలు ప్రత్యేకంగా వారి కోసమే అన్నట్లు వాటిపై వేగంగా పని చేస్తాయి... లేనోడికి వ్యతిరేకంగా చట్టం పాదరసం లాగా పని చేస్తూ.. ఉన్నోడికి తాబేలులా పని చేస్తుంది.. కానీ, ఇలాంటి పెద్దోళ్లకు మాత్రం సంవత్సరాలు గడిచినా వారి మీద చట్టాలు పని చేయడం లేదు, ఏ మాత్రం చలనం ఉండదు.. భారత రాజ్యాంగం సమ సామాజం స్థాపన కోసం చట్టాలను చేస్తే అధికారంలో ఉన్న కొందరు అవి నిర్వీర్యం చేస్తున్నారు.. మా కుటుంబం ప్రాణాలు మట్టిలో కలిసిపోయే వరకు పోరాడుతూనే ఉంటాము.. ఏదో ఒక్క రోజు నీతి న్యాయం కోసం ఉద్యోగం చేసే పోలీస్ న్యాయం చేస్తారనే.. ఆశతో.. సోఫియా తండ్రి సింగవరపు జోసెఫ్

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



అనంతపురం, ఆగస్టు 02 నవభూమి :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబరికు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %మీవవనిశీఖి.ఖ్యా.స్రఖీఱ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఇ ఈనెల 04వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఈనెల 04వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం






పెద్దపంజాణి ఆగస్టు 2(నవ భూమి):పెద్దపంజాణి మండలం శివాడి గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రామ్మూర్తి, ధనంజయ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో గ్రామ సేవా సమితి ఏర్పాటు చేసి ఇప్పటికి 32 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రి వారి సహకారంతో పెద్దపంజాణి మండలం శంకర్ రాయలపేట గ్రామంలో సంత గేటు ఆవరణ నందు చుట్టుపక్కల గ్రామస్తులకు వైద్య సదుపాయాలు కల్పించాలని ఉద్దేశ్యముతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రకాల వ్యాధిగ్రస్తులు పేదలు, నిరుపేదలు డబ్బు ఖర్చుపెట్టలేక సతమతమవుతున్న విషయాన్ని గమనించి అటువంటి వారికి మా గ్రామ సేవా సమితి తరపున వైద్యం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గతంలో మా సంస్థ తరఫున అనేకమైన సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించమని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో గుట్టూరు గ్రామంలో భూమి విషయంపై తగాదాలు పడి కోర్టులో కేసు జరుగుతున్న కేసు పరిష్కారం కాకపోవడంతో మా సంస్థ దృష్టికి రావడంతో తమ బృందం అన్నదమ్ములకు అవగాహన కల్పించి రాజీ కుదిరించి పరిష్కరించామన్నారు. అదేవిధంగా శివాడి గ్రామములో 300 అడుగులు తాగునీటి పైపులైన్ కోసం తమ సంస్థ నిధులతో ఖర్చు చేసి ప్రజలకు తాగునీరు అందించడం జరిగింది అన్నారు. పి .ఇ .ఎస్ డాక్టర్లు చంద్ర, వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి వస్తున్న రోగులకు బీపీ, షుగరు ,బోదకాలు, దీర్ఘకాలిక వ్యాధులు క్యాన్సర్ ,రక్తహీనత , తదితర వాటికి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇక్కడ పరిశీలించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం పి ఈ ఎస్ ఆసుపత్రికి రాకపోకల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి అనేకమంది ముందుకు వస్తున్నారని, ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని గ్రామ సేవ సమితి నిర్వాహకులు రామ్మూర్తి, ధనంజయ తెలిపారు.

## రైతును రాజును చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం


ఉప్పలగుప్తం (నవభూమి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మరొక సూపర్ సిక్స్ పథకం అన్నదాత సుఖీభవ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46.50 నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. అలాగే అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 9 కోట్లు రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి లో ఏర్పాటు చేయబడిన అన్నదాత సుఖీభవ మొదటి విడత కార్యక్రమంలో పాల్గొని ధాన్యంతో ముఖ్యమంత్రివర్యులకు అభిషేకం చేసిన గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు .ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు,డీసీఎంసీ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కంకటాల రామం, రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పిచ్చెట్టి విజయలక్ష్మి, రోళ్ళపాలెం సొసైటీ అధ్యక్షులు మట్టమహాలక్ష్మి ప్రభాకర్, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ మాజీ జెడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, భీమనపల్లి సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద, ఉప్పలగుప్తం మండలం టిడిపి అధ్యక్షులు అరిగెలా నానాజీ, ఇసుక పట్ల రఘుబాబు,గొల్లవిల్లి టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు, జనసేనా నాయకులు రఘుబాబు, లింగోలు పండు, నాగ మానస, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎరుబండి వెంకటేశ్వరరావు, అల్లవరం సొసైటీ అధ్యక్షులు కంకిపాటి గోపి, గోపవరం సొసైటీ అధ్యక్షులు సాకా రాంబాబు, చిక్కం సుధారాణి, మంచెం బాలకృష్ణ, ఆకుల సూర్యనారాయణ మూర్తి, దున్నాల దుర్గ, నిమ్మకాయల రాము, బండారి సాయిబాబు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, యాళ్ల బ్రహ్మానందం, అయితాబత్తుల వెంకటకృష్ణారావు, రవణం మధు, వలవల శివరావు, గంధం శ్రీను, ఎం సీతారాములు మరియు వ్యవసాయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోరైతులు తదితరులు పాల్గొన్నారు



## అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

- అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ది
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా








ఎమ్మిగనూరు, ఆగస్టు 02, (నవభూమి): అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ గా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ది కలిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ రాఘవేంద్ర చౌదరి ఆధ్వర్యంలో బనవాసి లో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా 20 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు.. అందులో భాగంగా ఈరోజు మొదటి విడత కింద రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 70 వేల ఎకరాల్లో పంటలు సాగవుతోందని, 9 వేల 264 క్వింటాళ్ళ విత్తనాలను, ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. యూరియాకు ఇంకా డిమాండ్ ఉందని, ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాల్లో, పాక్స్ లో యూరియాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.వ్యవసాయంలో రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళాలని కలెక్టర్ రైతులకు సూచించారు..ఒకప్పుడు మనమందరం సేంద్రియ ఎరువులతోనే పంటలు పండించే వాళ్ళమని, కాలక్రమేణ ఎరువులు వేయడం, పురుగుల మందు చల్లడం లాంటివి చేస్తున్నామన్నారు.. వాటి ద్వారా పంట పెరిగినప్పటికీ, ఆరోగ్యానికి చాలా హానికరంగా మారిపోయిందన్నారు.. అందువల్ల మరల సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలన్నారు.... యూరియా ను తగ్గించి నానో ఎరువుల వాడకానికి అలవాటు పడాలన్నారు.. జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ కింద లక్ష 32 వేల ఎకరాలలో సాగు లక్ష్యం కాగా 52 వేల ఎకరాల్లో నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు... పంటల సబ్సిడీ, పంటల ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ తదితర పథకాలకు ఈ క్రాప్ ఆధారంగా డేటా తీసుకోవడం జరుగుతుందన్నారు.. అందువల్ల రైతులందరూ ఖచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.డ్రోన్ టెక్నాలజీ ని ఉపయోగించుకుని రైతులు లబ్ది పొందాలని కలెక్టర్ రైతులను కోరారు..జిల్లాలో 35 మందికి డ్రోన్స్ ని మంజూరు చేయడం జరుగుతోందన్నారు. డ్రోన్ ను ఉపయోగించడం వల్ల కొంతమందికి ఉపాధి రావడంతో పాటు ఇన్వెస్ట్మెంట్ తగ్గుతుందన్నారు.. జిల్లాలో రైతులు హార్టికల్చర్ పంటల సాగు ను పెంచాలన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి, వ్యవసాయ అధికారుల సలహాలను తీసుకుని రైతులు పంటలు సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హెచ్ఎన్ఎస్- ఎస్ కెనాల్ 3 వేల 500 క్యూసెక్కుల మేరకు వెడల్పు చేయడం జరిగిందని, తద్వారా జిల్లాలో నీటి పారుదల సౌకర్యం పెరుగుతుందన్నారు. అలాగే 68 ట్యాంక్ లను పూర్తిగా నింపడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు కూడా నీటిని వదలడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.సబ్ కలెక్టర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది కి సంబంధించిన మెగా చెక్కును రైతులకు అందచేశారు.అదే విధంగా రైతులకు విత్తన సంచులను అందించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ను కలెక్టర్ రంజిత్ భాష పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు మార్కెట్ చైర్మన్ మల్లయ్య, తెదేపా నాయకులు, నందవరం సహకార బ్యాంకు చైర్మన్ ధర్మాపురం గోపాల్, నందవరం మండల కన్వీనర్ కాసిం వల్లి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ శేషఫణి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆనందంగా ఉంటేనే.. రాష్ట్రం సస్యశ్యామలం









పర్చూరు, ఆగస్టు 2 (నవభూమి) :రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని, రైతుకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం పర్చూరు వ్యవసాయ మార్కెట్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పర్చూరు, ఆగస్టు 2: రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని, కూటమి ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం పర్చూరు వ్యవసాయ మార్కెట్లో నిర్వహించిన అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ పథక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.ఎన్నికల హామీలలో భాగంగా రైతులకు సంవత్సరానికి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.6,000 మంజూరు చేస్తోందన్నారు. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174 కోట్లు జమయ్యాయని, పర్చూరు నియోజకవర్గంలోని 37,861 మంది రైతులకు రూ.26.19 కోట్లు జమ కానున్నాయని చెప్పారు.గత వైసీపీ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సబ్సిడీ యంత్రపరికరాలు, బిందుసేద్యం, రైతు రథాలు అన్నింటిని నిలిపివేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం డ్రోన్లు, విత్తనాలు, సబ్సిడీ పరికరాలతో రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి లవన్న, ఏడిఏలు ప్రవీణ్, రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతి..

### ఎస్సై మహమ్మద్ రఫీ వెల్లడి

మేదరమెట్ల, ఆగస్టు 2 (నవభూమి): మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అనమనమురు గ్రామానికి చెందిన కవల సాంబశివరావు (45) అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసుల కథనం ప్రకారం, సాంబశివరావు మేదరమెట్ల గ్రామంలోని ఎస్.బీ. కళ్యాణ మండపం ఎదుట తన మోటార్‌సైకిల్ (%ూా 27ూ% 2867) పై ప్రయాణిస్తున్న సమయంలో, అదే దిశగా అతివేగంగా వచ్చిన ఒక ప్రైవేట్ గ్రానైట్ కంపెనీకి చెందిన మినీ బస్సు అతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో సాంబశివరావు తలకు తీవ్రగాయాలు ఏర్పడి, ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.




## ప్రతి ఆదివాసికి హక్కులు చట్టాలపై అవగాహన తప్పనిసరి

- నవోత్సవంలో భాగంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపు
- ఆదివాసి విద్యార్థులు యువతీ యువకులు అన్ని రంగాల్లో రాణించాలి




ఎటపాక నవభూమి : ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న పురస్కరించుకుని ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) నిర్వహిస్తున్న నవోత్సవాల్లో భాగంగా శనివారం నాడు ఎటపాక లోని బాలికల ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాలలో మరియు వైటీసీలో ట్రైనింగ్ విద్యార్థులకు ఆదివాసి చట్టాలపై ప్రపంచ ఆదివాసి దినోత్సవం యొక్క ఆవశ్యకత పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ప్రతి ఆదివాసి విద్యార్థి యువతి యువకులు భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన చట్టాలపై హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, రాజకీయ వంటి ఉన్నత రంగాలలో రాణించాలని ఆయన విద్యార్థులను కోరారు. భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన చట్టాలు అమలకు నోచుకోక ఆదివాసులు హక్కులకు దూరమవుతున్నారని, ఎంతోమంది ఆదివాసీల పోరాటాల ఫలితంగా, అంబేద్కర్ కృషి ఫలితంగా, రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు సంక్రమించిన చట్టాలు నేడు అమలకు నోచుకోకపోవడంతో ఏజెన్సీలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఏజెన్సీలో ఉన్న వనరులన్నీ కూడా బయట వాళ్ళు దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసి చట్టాలు సరిగ్గ అమలు కాకపోవటం వలన ఐదవ షెడ్యూల్ భూభాగం మొత్తం కూడా పరాయిపాలనాలో వెళుతుందని, ఆదివాసులు సొంత గడ్డపై ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఆదివాసి సంస్కృతి తోనే ఆదివాసులకు ఆత్మ అభిమానం దక్కుతుందని ఆదివాసి సంస్కృతిని కోల్పోతే ఆదివాసులు ఆత్మనున్యత కు గురవుతారని, కావున ఆదివాసికి తమ హక్కులు సాధించాలంటే ఆత్మ అభిమానం ముఖ్యమని ప్రతి ఆదివాసి ఆత్మ అభిమానంతో బతకాలని తమ జాతి ఉనికి కోసం చట్టాల పటిష్ట అమలు కోసం భావితరాల భవిష్యత్తు కోసం చట్టాలపై అవగాహన పెంపొందించుకుంటూ వాటి అమలు కోసం ఉద్యమించాల్సిన అవసరం కూడా ఉందని ఆయన పిలుపునిచ్చారు. చదువుకునే విద్యార్థులు అందరూ కూడా ఆదివాసి హక్కుల - చట్టాల గురించి తెలుసుకొని తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, అదేవిధంగా సాంస్కృతిక పండుగలు సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు మొదలగునవి తల్లిదండ్రుల నుండి విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఆదివాసి సంస్కృతి చట్టాలు హక్కులు పై ప్రత్యేక సిలబస్ ఏర్పాటు చేసి పాఠ్యాంశాలు చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఐక్యరాజ్యసమితి ఉద్దేశం కూడా ఆదివాసులు అభివృద్ధి చెందాలని అంతరించిపోతున్న ఆదిమ సమాజాన్ని పరిరక్షించాలని, వాళ్ళ హక్కులు వాళ్ళకి పరిపూర్ణంగా అందించాలని, అటవీ సంపద ఏజెన్సీ సంపద పూర్తిగా ఆదివాసులకు దక్కిననాడే ఆదివాసుల అభివృద్ధి బాట పడతారని" ఐక్యరాజ్యసమితి అనేక అంతర్జాతీయ సదస్సులు వెల్లడించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి నాయకులు , విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదిన సందర్భంగా తెలుగు తమ్ముల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు









అనంతపురం ఆగస్టు 02 నవభూమి :ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలుచోట్ల పలు కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి పుట్టపర్తి నియోజకవర్గ మహిళా ఎమ్మెల్యే గా ఎన్నికైన పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి కేక్ కట్ చేశారు. అంతేకాకుండా వృద్ధాశ్రమము ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పేదలకు బ్రెడ్లు, స్వీట్లు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తచెరువు బుక్కపట్నం నల్లమాడ , ఓడి చెరువు ,అమడ గూరు మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం వేడుక రోజునే రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం ఎంతో గర్వకారమని నియోజకవర్గ టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, కొత్తచెరువు మండలానికి చెందిన సాలక్క గారి శ్రీనివాసులు , టిడిపి కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ , ప్రాథమిక సహకార సొసైటీ బండ్లపల్లి అధ్యక్షులు శంకరప్ప ,పుట్టపర్తి సింగల్ విండో అధ్యక్షులు విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి , ముమ్మినేని వెంకట రాముడు, అమడ గూరు మండల సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , ఓడి చెరువు మండలంలో మండల కన్వీనర్ శెట్టి వారి జయ చంద్ర ,మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి , ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, బొల్లం శివారెడ్డి ,నిజాం పీట్ల సుధాకర్, ఓబుల్ రెడ్డి,నల్ల మాడ మండలంలో కన్వీనర్ మైలే శివశంకర్ , సహకార సొసైటీ అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి ,కేశవరెడ్డి , సలాం ఖా ,మంజునాథ్ రెడ్డి, బుట్టి నాగభూషణం రిటైర్డ్ టీచర్ లక్ష్మన్న , బుక్కపట్నం మండలం నుంచి మండల కన్వీనర్ మల్ రెడ్డి గంగాధర్ , సింగల్ విండో అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు చెన్నకృష్ణ ,ప్రభాకర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ,బాలు హర్షం వ్యక్తం చేశారు.రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం అన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమంటూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 46.86 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 3,174.43 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. తొలివిడత 7000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి కూటమి ప్రభుత్వానికి పాలాభిషేకం చేసి ఆనంద ఉత్సవాల మధ్య మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

నవభూమి
www.navabhoomi.in




# అశోక్ బాబుకు సంఘీభావం తెలియజేస్తున్న చల్లా రామయ్య

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా వేమూరు నియోజకర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు భట్టిప్రోలు మండలం మురుగు కాలువలో ఉన్న గుర్రపు డెక్కలను శుభ్రం చేసి సాగుకాలువలలో రైతుల పంటలకోసం నీరు అందించాలని ప్రభుత్వ అధికారులకు నిరసన తెలియజేస్తుంటే కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు లు పోలీసులను వెంటబెట్టుకుని వరికూటి అశోక్ బాబు పై దాడిచేయటాన్ని బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు , సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేఖరులతో మాట్లాడుతూ రేపల్లె లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జ్ వరికూటి అశోక్ బాబు ని మర్యాదపుర్వకంగా కలిసి రైతులకోసం చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలియజేశామని అన్నారు. కూటమి సిఎం చంద్రబాబు , లోకేష్, పవన్ కళ్యాణ్ లు రైతుల సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. నిన్నటి నుంచి రైతుల సమస్యలను పరిష్కరించాలని రౌతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని నిరసన తెలుపుతూ వరికూటి అశోక్ బాబు మంచినీళ్ళు కూడా త్రాగకుండా, డాక్టర్ చేసే వైద్యపరీక్షలు కూడా చేయించుకోకుండా దీక్ష చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి బాపట్ల జిల్లా కలెక్టర్ వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని చల్లా రామయ్య మాట్లాడారు.

# బళ్లారి రాఘవ జీవితం స్ఫూర్తిదాయకం

### జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్



**బాపట్ల - నవభూమి :** ప్రముఖ రంగస్థల నటుడు, సామాజిక సంస్కర్త బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకొని బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, , ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, తహసీల్దార్ షేక్ షాలీమా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ కేవలం నటుడేగాక సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన కళాకారుడని పేర్కొన్నారు. భావోద్వేగాలకు, వాస్తవికతకు ప్రాధాన్యత ఇచ్చిన ఆయన నాటకాలు సమాజాన్ని చైతన్యపరిచేలా ఉన్నాయని కొనియాడారు. కళను వినోదంగా కాకుండా సామాజిక మార్పు కోసం వేదికగా వాడిన ఘనత రాఘవదేనన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బళ్లారి రాఘవ జీవిత తత్వం యువతకు ఆదర్శం

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




**అనంతపురం ఆగస్టు 02 నవభూమి :** నాటకరంగ మహనీయుడైన బళ్లారి రాఘవ జీవిత తత్వం యువతకు ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు శ్రీ బళ్లారి రాఘవ 145వ జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పాల్గొని బళ్లారి రాఘవ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..తెలుగు నాటక రంగానికి బళ్లారి రాఘవ నటుడిగా మాత్రమే కాకుండా సమాజ మార్పుకు కృషిచేసిన మేధావిగా, వక్తగా, రచయితగా, దాతగా ఆయన పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో 1880 ఆగస్టు 2న జన్మించిన బళ్లారి రాఘవ చిన్న వయస్సులోనే నాటక రంగంలో అడుగుపెట్టి, తన అభినయం, వాక్చాతుర్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారని తెలిపారు. హరిశ్చంద్ర, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, బృహన్నల, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవరిది, సరిపడని సంగతులు ..ఆయనకు బాగా పేరు తెచ్చిన నాటకాలు. వారి అభినయానికి గాంధీ కూడా మెచ్చుకున్నారు. నాటకరంగం కోసం సంపాదించిన ధనాన్ని ప్రజల శ్రేయస్సు కోసం ఖర్చు చేసిన మహోన్నత వ్యక్తి రాఘవ అన్నారు. నటుడిగా మాత్రమే కాకుండా సమాజ సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఆంగ్లవాదులకు వ్యతిరేకంగా ఉద్యమించటంలో, మహిళల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంలో, తెలుగు సాహిత్యాభివృద్ధికి నూతన ఒరవడి తెచ్చిన మహానుభావులలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు.ప్రతి విద్యార్థి బళ్లారి రాఘవ జీవితం నుంచి తాము నేర్చుకోవలసిన పాఠాల్ని తెలుసుకోవాలి. కళను, సాహిత్యాన్ని దేశభక్తికి, నైతిక విలువలకు వేదికగా మార్చిన ఆయన జీవితం, నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టూరిజం ఇంచార్జి, డీఆర్డీఏ పిడి నరసయ్య, కలెక్టరేట్ ఏవో వెంకట నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత బాబు ఆగస్టస్ జన్మదిన వేడుకలు

**నెల్లూరు,ఆగస్టు 2,(నవభూమి):**:శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత బాబు ఆగస్ట్ జన్మదిన సందర్భంగా నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు దగ్గర ఉన్న శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ నెల్లూరు జిల్లా ఆఫీసులో శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ సిబ్బంది మధ్య శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత బాబు ఆగస్ట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ నెల్లూరు జిల్లా ఆఫీసులో కేక్ కట్ చేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చాలు అందజేసి.. బాబు ఆగస్ట్ కు శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ సిబ్బంది,అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత బాబు ఆగస్ట్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ నెల్లూరు జిల్లా సిబ్బంది,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.








## అర్బన్ నియోజకవర్గంలో

# 371మంది రైతులకు అన్నదాత సుఖీభవ

◆ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు




**అనంతపురం ఆగస్టు 02 నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ అందించి వ్యవసాయానికి మరింత ఊతమిచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 371మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందింది. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించగా.. నాగిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రం నుంచి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. నారాయణపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మొత్తం 371మంది రైతులకు గాను.. రూ. 25.97లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. వ్యవసాయశాఖ అధికారులు, టిడిపి నాయకుల చేతుల మీదుగా రైతులకు ఈ చెక్కును అందజేశారు. ఇందులో పిఎం కిసాన్ కింద రూ. 7.42లక్షలు, అన్నదాద సుఖీభవ కింద రూ. 18.55లక్షలు విడుదలైంది. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ వల్ల రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి జరిగిందన్నారు. మొత్తం రూ. 2,342.92 కోట్లు రైతుల ఖాతాలో నేరుగా జమ చేశారన్నారు. పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్రం రూ. 6 వేల సాయం %-% అన్నదాత సుఖీభవ కింద మరో రూ. 14 వేలు కలిపి ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పారు. ఇందులో మొదటి విడుతగా 7వేల రూపాయల సాయం అందిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఇంత పెద్ద ఎత్తున సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలతో పాటు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా తీరుస్తున్నట్టు చెప్పారు. అందుకే అన్ని వర్గాల్లో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారిని రోజా పుష్పలత, ఎమ్మార్వో హరికుమార్, ఏఈఓలు మల్లికార్జున, మురళికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు సుందర్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు ఆదినారాయణ, కేశవరెడ్డి, వడ్డే హరి, ఈశ్వరయ్య, భాగ్యరాజ్ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ టీడీపీ









**ఒంగోలు-నవభూమి:** ఎన్ని కష్టాలున్నా.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనేది నా ఆకాంక్ష.రైతే రాజుగా మారాలి..ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది...అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ టీడీపీ..రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిలో ఆనందం చూడాలనేది నా కోరిక.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని జనసేన, బీజేపీ పొత్తుకు నాంది పలికాయి..కేంద్రంలో బీజేపీ నాలుగోసారి అధికారంలోకి వస్తుంది.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం.ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గర్వకారణం.ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం...గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది.గతప్రభుత్వం రూ.వెయ్యి పింఛన్ పెంచడానికి ఐదేళ్ల సమయం పట్టింది.మాప్రభుత్వం రాగానే పింఛన్ ను రూ.వెయ్యి పెంచి రూ.4 వేలు చేశాం మా ప్రభుత్వం జులైలో ఏర్పడినా.. ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్ ఇచ్చాం.పింఛన్ల కోసం ఏడాదికి రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం.పింఛన్ల కోసం తెలంగాణ రూ.8 వేల కోట్లే ఖర్చు చేస్తుంది.గత ప్రభుత్వం వితంతు పింఛన్లను రద్దు చేసింది.మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లను మళ్లీ తీసుకొచ్చాం.లబ్ధిదారులు ఎక్కడుంటే.. అక్కడే పింఛన్ ఇస్తున్నాం.ఒక నెల పింఛన్ తీసుకోకపోతే గత ప్రభుత్వం మళ్లీ ఇచ్చేది కాదు.ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసింది.2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం.ఉచిత బస్సు ప్రయాణం వల్ల 2.62 కోట్ల మంది లబ్ధి పొందుతారు.రూ.5కే భోజనం పెడుతున్న అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసింది.కరోనాలో అన్ని రంగాలు లాక్ డౌన్ లోకి వెళ్లినా. వ్యవసాయం వెళ్లలేదు.నేను డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే.. గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది దేశంలో డ్రిప్ ఇరిగేషన్ ప్రారంభించిందే మా ప్రభుత్వమే.ఆక్వా రైతులకు యూనిట్ రూ. 1.50కే విద్యుత్ ఇస్తాం.గతంలో మత్స్యకారులకు రూ.10 వేలు ఇస్తే.. మేము దానిని రెట్టింపు చేశాం.పోలవరం పూర్తయితే.. సముద్రంలోకి వెళ్లే నీళ్లను మనం వినియోగించుకోగలం.2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం.రైతులకు లాభం వచ్చేలా ఏ పంట వేయాలో అధ్యయనం చేసి చెబుతాం.పొగాకు రైతులను ఆదుకోవాలని రూ.273 కోట్లు ఖర్చు చేసి పొగాకు కొంటున్నాం.చిత్తూరులో మామిడి రైతులకు నష్టం రాకుండా కొనుగోలు చేశాం.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం.వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చాం.మా ప్రభుత్వ దూరదృష్టి వల్లే.. రిజర్వాయర్లన్నీ జలకళ సంతరించుకున్నాయి.

సాగునీటి కోసం 2014-19 మధ్య మా ప్రభుత్వం రూ.68 వేల కోట్లు ఖర్చు చేసింది.గత ప్రభుత్వం సాగునీటి రంగంపై కేవలం రూ.12 వేల కోట్లే ఖర్చు చేసింది.1995-96లో నేనే వెలుగొండ ప్రారంభించా.2019లో అధికారంలోకి వచ్చి ఉంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది.గత ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేసింది.రాబోయే సీజన్ కు ఫేజ్ 1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు తీసుకొచ్చే బాధ్యత నాది.అన్ని రిజర్వాయర్లకు నీళ్లిచ్చాం. ఎక్కడ చూసినా నీరు పుష్కలంగా ఉంది.చివరి భూములకు కూడా నీళ్లు తీసుకుపోయే బాధ్యత సాగునీటి సంఘాలది : ఇందులో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం కార్యక్రమం జరిపించారు ఎంపీలు మంత్రులు. ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

## పుట్టినరోజు సేవకు అంకితం

# ఆలూరు కుటుంబం ఆదర్శం

**అనంతపురం ఆగస్టు 02 నవభూమి :** గత పది సంవత్సరాలుగా మా కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజును జరుపుకునే ప్రతి సంవత్సరం మేము ఆనందాన్ని కాకుండా సేవ, కరుణ, బాధ్యత అనే విలువలతో నిండిన దారిలో ముందుకెళ్తూ వచ్చామని ఆలూరు దంపతులు ఆలూరు సాంబశివారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.ప్రతి సంవత్సరం ఆలూరు ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టి, ఆరోగ్య రంగం, పర్యావరణ పరిరక్షణ, పేదలకు మద్దతు, వృద్ధుల ఆదరణ వంటి అంశాల్లో అందరిని చేరువయ్యే ప్రయత్నం చేశామన్నారు.ఈ ఏడాది (2025) మరింత బాధ్యతతో మూడు ముఖ్యమైన సేవా కార్యక్రమాలను చేపట్టాం:భారత సైన్యానికి రూ.10,00,000 (పది లక్షలు) విరాళం %-% దేశ రక్షణలో నిలిచే మన జవాన్లకు గౌరవార్థం.బెంగళూరులోని బన్నేరుఘట్ట జూలో ఐదు జంతువులను దత్తత తీసుకుని రూ.1,00,000 (ఒక లక్ష) విరాళం %-% వన్యప్రాణుల పరిరక్షణ కోసం.చెన్నకేశవ వృద్ధాశ్రమానికి రూ.1,00,000 (ఒక లక్ష) విరాళం %-% 2024లో ప్రారంభించిన వార్షిక సహాయ ప్రతిజ్ఞలో భాగంగా.పదేళ్లుగా సేవా కార్యక్రమాలకు అంకితమవుతున్న ఆలూరు విరాట్ జన్మదినం 2025 సంవత్సరంలో %-% రూ.10 లక్షలు భారత సైన్యానికి, రూ.1 లక్ష బన్నేరుఘట్ట జూలో వన్యప్రాణుల దత్తత, రూ.1 లక్ష నార్పల మండలంలోని చెన్నకేశవ వృద్ధాశ్రమానికి 2024 సంవత్సరంలో %-% రూ.1 లక్ష చెన్నకేశవ వృద్ధాశ్రమానికి (వార్షిక సహాయ ప్రారంభం) 2023 సంవత్సరంలో %-% రూ.3.5 లక్షలు ఆర్డీటీ దివ్యాంగుల పాఠశాలకు (రెండు నెలల ఎమ్మెల్యే జీతం) 2022 సంవత్సరంలో %-% రూ.2 లక్షలు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుల బంధువుల కోసం షెడ్ ఏర్పాటు.2021 సంవత్సరంలో %-% రూ.10 లక్షలు నార్పల పీహెచ్సీ స్కానింగ్ మిషన్ %-% గ్రామీణ గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు..2020 సంవత్సరంలో %-% రూ.50 లక్షలు కోవిడ్ కేర్ సెంటర్ ఏ ఎస్ ఆర్ ఐ టి, సింగనమల (60 పడకలు, ఆక్సిజన్, పీపీఈ కిట్లు, ఆహారం, అంబులెన్స్, టెలిమెడిసిన్) 2019 సంవత్సరంలో %-% రూ.10 లక్షలు నీర్జంపల్లి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా దత్తత (వాటర్ ప్లాంట్, త్రాగునీటి సదుపాయం, మొక్కలు)2018 సంవత్సరంలో %-% రూ.10 లక్షలు ఈస్ట్ నరసాపురం, రోటరీపురంలో రెండు వాటర్ ప్లాంట్లు, రూ.10 లక్షలు సింగనమల నియోజకవర్గానికి ఉచిత అంబులెన్స్ సేవ 2017 సంవత్సరంలో - రూ.5 లక్షలు ఎస్ఆర్ఐటి కళాశాలలో బర్డ్ పార్క్ %-% అరుదైన పక్షులపై అవగాహన పెంపొందించేందుకు 2016 సంవత్సరంలో - రూ.5 లక్షలు రోటరీపురం, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు.ఈ ప్రయాణం ఒక చిన్న ఆలోచనగా మొదలై%ౌ% ఇప్పుడు మా కుమారుడిలో కరుణ, కృతజ్ఞత, బాధ్యత వంటి విలువలను పెంపొందించే దీర్ఘకాలిక జీవనపాఠంగా మారింది.ఈ సేవా యాత్రలో మా కుటుంబాన్ని ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు తెలిపారు.మీ అందరి ఆశీర్వాదం తమ కుమారుడు ఆలూరు విరాట్‌పై ఉండాలని కోరారు.









# మానవత్వం చాటుకున్న ఆ నలుగురు


### అనాథ యాచకురాలికి అంత్యక్రియలు



**బాపట్ల - నవభూమి :** సమాజంలో ఎంతో కొంత ఇంకా మానవత్వం బ్రతికేవుంది అని నిరూపించుకున్నారు ఆ నలుగురు..అనాథ శవమే కదా,యాచకులే కదా,దిక్కు లేని వారే కదా అని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సమాజంలో మేమున్నాం అంటూ ముందుకు వస్తున్నారు ఆ నలుగురు.బాపట్ల పట్టణంలోని మార్కెట్ సెంటర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఎన్నో ఏళ్లుగా యాచకత్వం చేసుకుంటూ బ్రిడ్జి కింద తల దాచుకుంటూ మరణించిన ఓ వృద్ధురాలిని మానవత్వంతో సీనియర్ జర్నలిస్ట్ బడుగు భరత్,మరో సహచర మీడియా మిత్రుడు చల్లా వెంకటేష్ ఆధ్వర్యంలో తమ మిత్ర బృందంతో కలిసి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవర రాజేష్, దార్ల శ్రీను,స్వామియేల్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలి విడత నిధులు విడుదల




**బాపట్ల - నవభూమి :** బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ప్రకాశం జిల్లా దర్శిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం అమలు చేస్తున్నామని తెలిపారు ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ. 20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ. 2 వేల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలు జత చేసి మొత్తం ఏడు వేలను రైతుల ఖాతాల్లో వేశాం.పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటికే ఈ పథకం కోసం 2,342 కోట్ల రూపాయాలను ఇప్పటికే విడుదల చేశాం. ఎవరికైనా సందేహం ఉంటే 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. బాపట్ల నియోజకవర్గం లో 18,385 మంది రైతులకు 12.39 కోట్ల రూపాయలు ఈ పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన పార్టీ టీడీపీ. అందుకే పార్టీ జెండా లోనే నాగలి గుర్తు ఉంటుందని అన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ అందిస్తున్నాం. యంత్ర పరికరాలు సబ్సీడీతో ఇచ్చాం. రైతు రథాలను ఇచ్చాం. కానీ గత ప్రభుత్వం వీటన్నింటినీ రద్దు చేసింది. రైతులకు పెట్టుబడి సహాయం కింద 12,500 ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం కేవలం 7,500 మాత్రమే ఇచ్చింది. గత ప్రభుత్వ కాలంలో ధాన్యం డబ్బులు కోసం రైతులు రొడ్డెక్కి ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నాం. గత వైసీపీ ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 1,674 కోట్లను కూడా చెల్లించింది. రాష్ట్ర చరిత్రలోనే 18 ఏళ్ల తర్వాత మొదటిసారి ప్రాజెక్టులన్నీ జులై నెల నాటికే నిండిపోయాయి. సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపాదికన కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు.ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ వారికి 3,826 కోట్ల రూపాయల రుణాలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.మామిడి, బర్లీ పొగాకు, కోకో, కొబ్బరి, పొగాకు, మిర్చి, టమాటో ఉత్పత్తుల ధరలు పడిపోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే మార్కెట్లో జోక్యం చేసుకొని రైతులు నష్ట పోకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను ఉపయోగించి రైతులకు ఖర్చు తగ్గించే పని చేస్తున్నామని అన్నారు.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతి రావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటీ కిషోర్ బాబు, అధికారులు రైతులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్పపై వైసీపీ పార్టీ వేటు

### పలమనేరు నియోజకవర్గ



**పెద్దపంజాణి, ఆగస్టు 2(నావ భూమి)** :పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్ప పై వైసీపీ పార్టీ శనివారం వేటు విధించింది. వైసిపి ఎంపీపీగా ఉంటూ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో పాటు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొంటున్నారని కావున వైసిపి పార్టీకి మరియు అతని సభ్యత్వాన్ని తొలగిస్తూ పార్టీ నుంచి పూర్తిస్థాయిలో బహిష్కరిస్తున్నట్లు జిల్లా వైసీపీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.